# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in | ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 162 గుంటూరు, శనివారం 21- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-







## ఢిల్లీ ఏఐ సమ్మిట్‌కు చంద్రబాబు

# టెక్ దిగ్గజాలతో ఒప్పందాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ – ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుంది. ఏపీలో క్వాంటమ్ – ఏఐ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌళిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది సర్కార్. ఏపీని క్వాంటమ్ – ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడం... అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. భవిష్యత్ టెక్నాలజీని



అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ – క్వాంటమ్ రంగాల్లో శిక్షణ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ – క్వాంటమ్ వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది.



## ఏడాదిలోనే

# 26 లక్షల కోట్లు

**(క్రైమ్ కౌంటర్ న్యూస్):** వాషింగ్టన్, ఫిబ్రవరి 20: ఇతర దేశాల నుంచి అమెరికాలోకి వచ్చే వస్తువులపై భారీగా సుంకాలు విధించటం ద్వారా అమెరికా ఖజానాను నింపాలన్న ట్రంప్ ఆశయం గతేడాది నెరవేరింది. 2025 ఏప్రిల్‌లో భారత్ సహా అనేక దేశాలపై సుంకాలను భారీగా విధించిన తర్వాత నుంచి కస్టమ్స్ డ్యూటీ, ఇతర పన్నులు, ఫీజుల ద్వారా అంతకుముందు ఉన్న సుంకాలతో కలిపి మొత్తంగా దాదాపు రూ.26,06,300 (287 బిలియన్‌డాలర్లు) కోట్ల ఆదాయం వచ్చింది. 2024తో పోల్చితే ఇది ఏకంగా మూడింతలు అ?ధికం కావటం గమనార్హం. అన్ని దేశాలపై కలిపి ట్రంప్ సగటున 17౹సుంకాలు విధించారు. 1932 తర్వాత ఇవే అత్యధిక సుంకాలు.

వాణిజ్య లోటు తగ్గినా..

ఇతర దేశాలతో అమెరికాకు ఉన్న వాణిజ్య లోటును తగ్గించి, తన దేశంలోని వస్తూత్పత్తి పరిశ్రమను బలోపేతం చేయటం కోసమే సుంకాలు విధిస్తున్నట్లు నాడు ట్రంప్ ప్రకటించారు. ఇతర దేశాల నుంచి అమెరికా కొంటున్న వస్తువులు అధికంగా, ఇతర దేశాలకు అమెరికా అమ్ముతున్న వస్తువులు తక్కువగా ఉంటున్నాయని.. ఈ పరిస్థితిని సుంకాల ద్వారా మార్చేస్తానని ఆయన తెలిపారు. ట్రంప్ ఆశించిన ట్లుగానే వాణిజ్య లోటు 2009 సెప్టెంబర్ స్థాయికితగ్గింది. అయితే, అమెరికాలో తయారీ పరిశ్రమ భారీగా వృద్ధి సాధిస్తుందని, ఉద్యోగాల కల్పన జరుగుతుందన్న ట్రంప్ అంచనాలు తప్పాయి. సుంకాల వల్ల ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకొనే వస్తువుల ధరలు పెరిగినప్పటికీ.. అమెరికా కంపెనీలు కొనుగోళ్లను కొనసాగిం చాయి. దీంతో అమెరికాలో ఆ వస్తువుల ధరలు పెరిగి అంతిమంగా ఆ దేశ ప్రజలపైనే అధిక భారం పడింది. మరోవైపు అమెరికాలో వస్తూత్పత్తి ఆశించిన స్థాయిలో పెరగకపోవటంతో ఉద్యోగాల కల్పన కూడా జరగలేదు. సుంకాలు అధికంగా ఉన్న ఆటోమొబైల్ పరిశ్రమ మరింత ఒత్తిడికి గురైంది. అయితే, దీర్ఘకాలంలో దేశంలోనే కొత్త కంపెనీలు పుట్టుకొస్తాయని ట్రంప్ వాదన.

అమెరికా ప్రజలపైనే భారం

ట్రంప్ సుంకాలు అంతిమంగా ఆయన దేశ ప్రజలపైనే అధిక ధరల భారం మోపాయి. అమెరికా ప్రజలు వినియోగిస్తున్న వస్తువుల్లో అత్యధికం ఇతర దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుండటంతో.. సుంకాల వల్ల వాటి ధరలు పెరిగాయి. దీంతో అమెరికా రిటైల్ సంస్థలు ప్రారంభంలో వస్తువుల ధరలను పెంచాయి. తర్వాతి కాలంలో కొనుగోలుదారులను కోల్పోవాల్సి వస్తుందన్న భయంతో లాభాలను కొంతవరకు తగ్గించుకొని ధరలను తగ్గించాయి. దీంతో 2025 చివరి నాటికి అమెరికాలో రిటైల్ ద్రవ్యోల్బణం సాధారణ స్థితికి వచ్చింది. అయినా, ట్రంప్ టారి?ఫల వల్ల తమ జీవితాలు దుర్భరంగా మారాయని ఓ సర్వేలో 51౹ మంది తెలిపారు.



## 1,954 సరిహద్దు గ్రామాల సమగ్రాభివృద్ధి

**నాథన్‌పూర్, ఫిబ్రవరి 20 క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశ సరిహద్దుల వద్ద వలసలు, చొరబాట్లను నివారించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ జాగృతి కార్యక్రమం(వైబ్రెంట్ విలేజ్‌స్ ప్రోగ్రామ్)–2ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం అసోంలో ప్రారంభించారు. పాకిస్థాన్, బంగ్లా సరిహద్దులకు ఆనుకొని ఉన్న దేశంలోని 17 రాష్ట్రాల్లోని 334 బ్లాకుల్లో ఉన్న 1,954 గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ పథకం కోసం కేంద్రం రూ.6,900 కోట్లు బడ్జెట్ కేటాయించినట్టు తెలిపారు. రెండో దశ కార్యక్రమంలో అసోంలోని తొమ్మిది జిల్లాల్లో ఉన్న 140 గ్రామాలను ఎంపిక చేసినట్టు వెల్లడించారు. ఇక, అసోంలో గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సరిహద్దు భద్రతను పట్టించుకోలేదని, దాని వల్లే అసోంలో చొరబాట్లు పెరిగాయని అమిత్‌షా పేర్కొన్నారు.

# దేవుడంటే భక్తి లేదు, భయం లేదు..

## జగన్ అండ్ కో పై లోకేశ్ ధ్వజం



**అమరావతి, ఫిబ్రవరి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై( ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో నారా లోకేశ్ మాట్లాడుతూ.. 'శ్రీవారికి చేసిన మహాపాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీకు దేవుడంటే భక్తి లేదు, భయం లేదు. హిందువుల మనోభావాలంటే లెక్క లేదు. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలను అక్కడే విసిరేసి వెళ్లిపోవడం క్షమించరాని పాపం. వెంకన్న స్వామితో పెట్టుకోవద్దు జగన్' అని నారా లోకేశ్ ధ్వజమెత్తారు.



## ఒత్తిళ్లతోనే మోదీ అమెరికాకు

# దాసోహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ప్రధాని మోదీపై కాంగ్రెస్ అగ్ర నేత రాహు

2 లో

## దేవదేవుడిని అవమానించారు..

### వైసీపీ క్షమాపణ చెప్పాల్సిందే: కూటమి నేతలు



**అమరావతి, ఫిబ్రవరి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ శాసనమండలిలో వైసీపీ సభ్యులు శ్రీ వేంకటేశ్వర స్వామి ఫొటోలను ప్రదర్శించడం, టేబుల్‌పై విసిరివేయడంపై ఎన్‌డీఏ మిత్రపక్షాల సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవదేవుడిని అవమానించడంపై మండిపడ్డారు. ఈ విషయంపై మండలి ఛైర్మన్‌ను

2 లో

## లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం..

### రిటైర్డ్ ఐఏఎస్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు



**అమరావతి, ఫిబ్రవరి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్)::** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంపై అధ్యయనం జరిపి 45 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని దినేష్ కుమార్‌ను ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన పరిపాలన లోపాలు, టెండర్లపై సమగ్ర పరిశీలన చేసి ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించనుంది.

2 లో

## గోదావరి నది పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత



**అమరావతి, ఫిబ్రవరి 20 (క్రైమ్ కౌంటర్ న్యూస్)::** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. గోదావరి పుష్కరాల సందర్భంగా నది కాలుష్యం జరగకుండా తీసుకునే చర్యలపై ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు. 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు జరగనున్నాయని తెలిపారు. ఈ పుష్కరాల్లో నది పవిత్రతను కాపాడటం సహా కాలుష్యాన్ని నియంత్రించేలా ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని అన్నారు. డ్రెయిన్లతో పాటు, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం వల్ల నదికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. భక్తుల రద్దీ పెరిగే

2 లో

## గోదావరి నది పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత: మంత్రి నిమ్మల

అంచనాతో స్నాన ఘట్టాల సంఖ్యను పెంచామని వివరించారు. వివిధ శాఖల సమన్వయంతో నది కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి సూచనలను కూడా పాటిస్తామని తెలిపారు. గోదావరి నది పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కొన్ని చోట్ల జంతు కళేబరాలు, పౌల్ట్రీ వ్యర్థాలను నీటి వనరుల్లో కలిపేస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని నిమ్మల రామానాయుడు అభిప్రాయపడ్డారు.

## లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం.. రిటైర్డ్ ఐఏఎస్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు

ఏకసభ్య కమిషన్ ఏర్పాటుపై వైసీపీ రియాక్షన్మరోవైపు తిరుమల లడ్డూ అంశంలో ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయడంపై వైసీపీ స్పందించింది. ఈ విషయంపై వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయంపై భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై చంద్రబాబుకు నమ్మకం లేదని భూమన విమర్శించారు. సీబీఐ సిట్ నివేదిక తమకు అనుకూలంగా రాలేదు కనుకే.. ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. చంద్రబాబు కుట్రలను తిరుమల శ్రీవారు బయటపెట్టారంటూ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి అంశంపై సీబీఐ సిట్ నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా అధికార, విపక్షాల మధ్యన మాటలయుద్ధం జరుగుతోంది. నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని సీబీఐ సిట్ నివేదిక చెప్పిందంటూ వైసీపీ చెప్తుండగా.. కల్తీ జరిగినట్లు నివేదిక ద్వారా స్పష్టమైందని ప్రభుత్వం వాదన. ఈ నేపథ్యంలోనే ఇటీవల విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన కూటమి పార్టీలు.. ఈ వ్యవహారంపై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విలేకర్ల సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. తిరుమల లడ్డూలో కల్తీకి సంబంధించి అసలు దోషులను గుర్తిస్తామన్న చంద్రబాబు.. సీబీఐ సిట్ తమకు పంపిన నివేదికపై ఏకసభ్య కమిషన్ ద్వారా అధ్యయనం జరుపుతామని ఇటీవల ప్రకటించారు. ఈ క్రమంలోనే రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ దినేష్ కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. 45 రోజుల్లోగా సీబీఐ నివేదికతో పాటుగా ఇతర అంశాలపై అధ్యయనం జరిపి నివేదిక సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం.. రిటైర్డ్ ఐఏఎస్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు

## దేవదేవుడిని అవమానించారు.. వైసీపీ క్షమాపణ చెప్పాల్సిందే: కూటమి నేతలు

కలిసి ఫిర్యాదు చేసేందుకు మంత్రి నారా లోకేశ్‌తో పాటు కూటమి నేతలు వెళ్లారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో దేవుడి చిత్రాలను ఎలా అనుమతించారని సభ్యులు ప్రశ్నించారు. వేంకటేశ్వర స్వామి చిత్రాలను ప్లకార్డులుగా ప్రదర్శించిన వారిపై చర్యలు తీసుకోవాలని కూటమి నేతలు డిమాండ్ చేశారు. చెప్పులు, షూలు వేసుకుని సభకు రావడంపైనా ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ మిత్రపక్షాల సభ్యులు.. హిందూమత సంప్రదాయాలను గౌరవించడం లేదని విమర్శించారు. వేంకటేశ్వర స్వామిని రోజూ సభలో అపవిత్రం చేస్తున్నారన్నారు. 'గోవింద గోవింద' అంటూ గోవింద నామాలపై నినాదాలు చేయడం ఏమిటని బీజేపీ నేత సోము వీర్రాజు ప్రశ్నించారు. దేవుడి ఫొటోలను టేబుల్‌పై విసిరేసి వెళ్లడం దేవదేవుడికే అపచారమని కూటమి నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వైసీపీ సభ్యులు తక్షణమే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అప్పటివరకు సభ జరగేదిలేదని స్పష్టం చేశారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన పసి బిడ్డలు సహాయం

### పెదకూరపాడు బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు



(బెల్లంకొండ )(క్రైమ్ కౌంటర్)( నాయక్/ పెదకూరపాడు నియోజవర్గం కేంద్రంలో గ్రామానికి చెందిన రాయపూడి మోజేష్ నాగ రాణి. ఇటీవల మరణించడం జరిగింది. వివరాల్లోకెళ్తే పెదకూరపాడు నియోజకవర్గ పెదకూరపాడు గ్రామానికి చెందిన రాయపూడి మోజేష్ నాగరాణిల ఇరువురికి ఇద్దరు మగ బిడ్డలు ప్రవీణు శివమణికంఠఇటీవల మరణించడం జరిగింది ఇరువురు తల్లిదండ్రులు ఇరువురు నాలుగే నాలుగు రోజులు తేడాతోచనిపోవడంతో ఇద్దరు మగ పిల్లలను అనాధలుగా మిగిలారు వారిని శాసనసభ్యులు సూక్తి మేరకు పెదకూరపాడుబీసీ సెల్ అధ్యక్షులు గుంజగంగారావు ఇరువురు పిల్లలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు రాంబాబు నితీష్ మణికంఠ. ఏసు పాదం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఒత్తిళ్లతోనే మోదీ అమెరికాకు దాసోహం: రాహుల్

ల్‌గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. ఆయన నోరునొక్కారని.. ఒత్తిళ్ల కారణంగానే ఆయన అమెరికాకు సంపూర్తిగా దాసోహమై ఒప్పందానికి అంగీకరించారని ఆరోపించారు. ఈ ఒప్పందంతో భారత్‌కు చాలా తక్కువ లబ్ధి కలుగుతుందని.. అమెరికాకు ఎన్నో ప్రయోజనాలని శుక్రవారం 'ఎక్స్'లో విమర్శించారు. 'అమెరికన్లను సంతృప్తిపరచడానికి మన అన్నదాతలను ఎందుకు బలిచేశారు? మన చమురు సరఫరాలను అమెరికా నియంత్రించేలా ఇంధన భద్రతపై ఎందుకు రాజీపడ్డారు' అని ప్రశ్నించారు. కాగా.. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంతో రైతులపై పడే ప్రతికూల ప్రభావాలను తెలియజేస్తూ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా కిసాన్ సమ్మేళనాలను నిర్వహించనుంది. ఈ నెల 24న వీటికి శ్రీకారం చుట్టనున్నారు. ఆ కార్యక్రమానికి రాహుల్, ఖర్గే హాజరు కానున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేత




చిన్నగంజాం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ రాజుబంగారుపాలెం గ్రామానికి చెందిన కుక్కల మొలకమ్మకు అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం మంజూరైంది. ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు రూ.1,26,870 విలువైన ఎల్‌ఓసి చెక్కును నాయకులు, క్యాంపు కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతినిధులు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో తోడ్పడుతోందని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారికి ప్రభుత్వం తక్షణ సహాయం అందజేస్తుందని తెలిపారు

## దైవంలా పూజించే శివ ద్వారం పక్కన నాటు సార తాగి బాటిల్స్ అన్నీ కూడా ద్వారం పక్కన వదిలేసి పోతున్నారు అధికారులు చర్యలు తీసుకోవాలి



అల్లూరి సీతారామరాజు హుకుంపేట మండలం గడికించుమండ గ్రామం పంచాయితీలో గల శివాలయమునకు వెళ్లే ద్వారము పక్కన మధ్యము తాగి బాటిల్స్ ద్వారం దగ్గర విసిరేసి పోతున్నారు దీని కారణంగా నడవడానికి కూడా ఇబ్బంది అక్కడ దీపం ఒకప్పుడు పెట్టే వాళ్ళు ఇప్పుడు దీపం పెట్టడానికి కూడా లేనంత మందుబాబులు మార్చి వేశారు దయచేసి పోలీస్ అధికారులకు పత్రిక రూపంలో ఎన్జీ హ్యూమన్ రైట్స్ చైర్మన్ నందం నరసింహం గారు ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా హ్యూమన్ రైట్స్ మీడియా సెక్రెటరీ విజయ్ కుమార్ తెలియజేయడం జరిగింది లేనిపక్షంలో దైవంలో పూజించే శివుని ఆలయమునకు వెళ్లే ద్వారము అపవిత్రంగా మార్చిన వాళ్ల మీద తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు అలాగే ఎన్జీ హ్యూమన్ రైట్స్ మీడియా సెక్రెటరీ విజయ్ కుమార్ తెలియజేయడం జరిగింది

## మహిళా అదృశ్యం పై రైల్వే పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు



క్రైమ్ కౌంటర్ న్యూస్.... గుంటూరు రైల్వే స్టేషన్ రెండో నెంబర్ ఫ్లాట్ ఫామ్ పై నుండి ఈనెల 16 వ తేదీ నుండి ఒక మహిళ అదృశ్యశీ అయినట్టు పోలీసులు గుర్తించారు వివరాల్లోకి వెళితే షేక్ అఫ్రీన్ అలియాస్ సుజాత 32 సంవత్సరాల వయసు కలిగిన నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం సాయిబాబా పేట చెందిన మతిస్థిమితం లేని మహిళగా గుర్తించారు ఆమె భర్త రఫీ గుంటూరు రైల్వే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడంతో వివరాలు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు జిఆర్ ఎస్ఐ దీపిక తెలియజేశారు..

ఈ నెంబర్ కి దయచేసి ఫోన్ చేయండి 9247585719

## జగన్ ను కలిసిన అంబటి రాంబాబు



క్రైమ్ కౌంటర్ న్యూస్.. వైసీపీ చీఫ్ జగన్ మోహన్ రెడ్డితో ఆ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబు భేటీ అయ్యారు. రెండు రోజుల క్రితం ఆయన జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే అధినేతను కలిసి పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. ప్రజా పోరాటం ఆపొద్దని అంబటికి జగన్ సూచించారు. కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టిందని, వాటిని న్యాయపరంగా ఎదుర్కొందామని చెప్పారు. కొందరు పోలీసుల తీరును కూడా జగన్ తప్పుబట్టారు.

## మూడు వారాలు.. రూ.110కోట్లు

క్రైమ్ కౌంటర్ న్యూస్): ఒంగోలు ఫిబ్రవరి 20 ఉపాధి మెటీరియల్ కోటా ని?ధుల వినియోగం కోసం యంత్రాంగం ఉరుకులు, పరుగులు పెడుతోంది. పథకం నిబంధనల ప్రకారం కూలీలకు పనులు కల్పించడం ద్వారా జిల్లాలో వేతన రూపంలో ఎంత నిధులు ఖర్చవుతాయో అందులో రెండొంతుల మేర అదనంగా మెటీరియల్ కోటా కింద మంజూరవుతాయి. వాటితో గ్రామీణప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి పైపులైన్లు, భవనాల నిర్మాణాలు, ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుంది. డ్వామా శాఖ పరంగా చేపట్టే పండ్లతోటల అభివృద్ధి, మొక్కల పెంపకం, జలసంరక్షణలో భాగంగా పంట కుంటలు, ఇంకుడుగుంతల తవ్వకాలు, మినీగోకులాల నిర్మాణం వంటి వాటికి ఆ నిధులు ఖర్చు చేయొచ్చు. జిల్లాలో ప్రస్తుత ఏడాది రూ.280కోట్ల మేర కూలీల పనుల కల్పన ద్వారా వేతన రూపంలో రాగా నిబంధనల ప్రకారం రూ.183కోట్ల వరకు మెటీరియల్ కోటా కింద నిధులు వచ్చే అవకాశం ఉంది. గత సెప్టెంబరు నాటికే ఆ మేరకు స్పష్టమైన అంచనా ఉన్నప్పటికీ గత ఆర్థిక సంవత్సరంలో మంజూరైన అనేక పనులను చాలా ప్రాంతాల్లో ఈ ఏడాది వేసవిలో పూర్తి చేసి ఎం.బుక్‌లు నమోదు చేసి ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సమస్యే రావడంతో రాష్ట్రప్రభుత్వం స్పందించింది. కేంద్రం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడంతో పదికి బదులు 20 పనుల వరకు పెంచింది. ఆ ప్రతిపాదికన ఉమ్మడి జిల్లాలో ఏయే గ్రామాల్లో పనులకు అవకాశం ఉందో గుర్తించి ప్రజాప్రతినిధులతో చర్చించి చివరకు ఈనెలలో అధికారులు పనులు మంజూరు చేయడం ప్రారంభించారు. అలా ఉమ్మడి జిల్లాలో ఒక్కో నియోజకవర్గానికి రూ.12కోట్ల నుంచి రూ.17కోట్ల వరకు కేటాయించారు. అలా రూ.110 కోట్ల విలువైన పనులు మంజూరుచేశారు. ఉమ్మడి జిల్లాలో 729 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 196 గ్రామాల్లో 368 పనులను ఇలా మంజూరు చేశారు. ఒక్కో పనికి కనిష్ఠంగా రూ.10లక్షలు, గరిష్ఠంగా రూ.50లక్షలు కేటాయించగా అధికశాతం పనులు సీసీరోడ్లు, తారురోడ్లు, మెటల్‌రోడ్లతోపాటు కొన్నిచోట్ల డ్రైన్ల నిర్మాణాలు ఉన్నాయి.

అందుబాటులో ఉన్న నిధుల వినియోగం

ఈ ఏడాది అందుబాటులో ఉన్న రూ.183 కోట్ల ఉపాధి మెటీరియల్ కోటా నిధులలో గతేడాది మంజూరు చేసి ఈ ఏడాది పూర్తిచేసిన అలాగే గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన పనులకు పెండింగ్ ఉన్న బిల్లులు కలిపి సుమారు రూ.65 కోట్లు ఉన్నాయి. వాటిని కూడా ఈ ఏడాది నిధులతో సర్దుబాటు చేశారు. అవి పోను సుమారు రూ.118 కోట్లు ఈ ఏడాది పనులకు అందుబాటులో ఉన్నాయి. మరో రూ.25కోట్ల వరకు డ్వామా శాఖ పరంగా చేసే పనులకు ఖర్చు కాగా ప్రస్తుతం సుమారు రూ.90 కోట్లు అటుఇటుగా నిధులు అందుబాటులో ఉన్నాయి. దీంతో మొత్తం రూ.110కోట్ల పనులు మంజూరు చేశారు. గతంలో మంజూరు చేసిన పనులలో 20శాతం పలు కారణాలతో ఆగిపోవడం లేదా అసంపూర్తిగా ఉన్నాయి. దానిని దృష్టిలో పెట్టుకొని అందుబాటులో ఉన్న నిధుల మొత్తాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అదనంగా రూ.20 కోట్లకుపైగా పనులు మంజూరుచేసినట్లు సమాచారం.

కేంద్రం మెలికతో ఆటంకం

గత టీడీపీ ప్రభుత్వంలో చేసిన పనులకు సంబంధించి పెద్దమొత్తంలో నిధులను వైసీపీ వచ్చాక బిల్లులు చెల్లించకుండా ఆపేసింది. అలా ఆపిన వాటిలో కోట్లాది రూపాయల పనులకు సంబంధించిన నమోదు కూడా సరిగా జరగలేదు. దీంతో ఈ ఏడాది అందుబాటులోకి వచ్చే నిధులతోపాటు పాత బిల్లులను తొలుత చెల్లించే ఆలోచనలో ఉన్న ప్రభుత్వం కొత్త పనులు మంజూరును పట్టించుకోలేదు. అయితే పాత పనుల బిల్లుల చెల్లింపునకు సాఫ్ట్‌వేర్‌లో నమోదుకు కేంద్రం అనుమతి అవసరం కావడంతో ఆ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యమైంది. ఈనేపథ్యంలో కొత్త పనుల మంజూరు కూడా మరింత ఆలస్యమైంది. డిసెంబరు ఆఖరు నాటికి పాత పనుల వ్యవహారాన్ని ఒక కొలిక్కి తెచ్చారు. తీరా జనవరి తొలివారంలో కొత్తవి మంజూరు ప్రక్రియను అధికారులు చేపట్టారు. ఒక గ్రామంలో జరుగుతున్న పనులు పదికి మించితే అలాంటి చోట కొత్తవి చేపట్టే అవకాశం లేదన్న మెలిక కేంద్రం పెట్టడంతో అత్యధిక గ్రామాల్లో మంజూరు చేసిన పనులకు ఆటంకం ఏర్పడింది.

సామగ్రి కోసం ప్రత్యేక చర్యలు

ఈపనులు పూర్తిచేసి ఎం.బుక్‌ను కూడా చేసి మార్చి 15లోపు సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తేనే కేంద్రం నుంచి నిధులు వస్తాయి. అందుకు ఇక మూడు వారాలు మాత్రమే సమయం ఉంది. దీంతో కలెక్టర్ రాజాబాబు నేతృత్వంలో డ్వామా, పీఆర్ అధికారులు పనుల పూర్తికి ఉరుకులు, పరుగులు తీస్తున్నారు. అధికశాతం రోడ్ల పనులు కావడంతో ఇసుక, కంకరు వంటి సామగ్రి తాజా ప్రభుత్వ విధానాలతో గనుల శాఖ అనుమతి, ప్రైవేటు సంస్థల బిల్లులు ఇవ్వడం వంటి ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. సకాలంలో వాటి చర్యల కోసం ప్రత్యేకంగా అటు గనులశాఖ, ఇటు పీఆర్ స్థానిక కార్యాలయాల్లోనూ డ్వామా సిబ్బందిని కేటాయించారు. మరోవైపు పనుల గుర్తింపు, చేసేవారి ఎంపికలో కీలకంగా వ్యవహరించిన ఆయా నియోజకవర్గాల నేతలు కూడా ఈ పనులు పూర్తిపై దృష్టిసారించారు. ఏమైనా మూడు వారాల్లో ఇంత పెద్దస్థాయిలో పనులు పూర్తిచేయాల్సి రావడంతో అందరూ హడావుడి పడుతున్నారు.

# కన్నెగంటి హనుమంతు 104 వర్ధంతిని జయప్రదం చేయవలసిందిగా కాపునాడు అధ్యక్షుడు కురియాల ఉదయభాస్కర్ విజ్ఞప్తి



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** కాపునాడు ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు పుల్లరి వ్యతిరేక ఉద్యమ నాయకుడు కన్నెగంటి హనుమంతు 104.వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా అన్ని మండలాలకు సంబంధించిన కాపు నాయకులు నిర్వహించవలసిందిగా కాపునాడు గుంటూరు పల్నాడు జిల్లాల అధ్యక్షుడు కురియాల ఉదయభాస్కర్ పిలుపునిచ్చారు. కన్నెగంటి హనుమంతు పల్నాడు జిల్లా దుర్గి మండలం మించాలపాడు గ్రామంలో అతి సాధారణమైన రైతు కుటుంబంలో కన్నెగంటి వెంకటయ్య అచ్చమ్మలకు జన్మించాడు అప్పటి బ్రిటిష్ వారు చేస్తున్న వికృత అరాచకాలకు ఇసుకెత్తిపోయి అప్పటి కలెక్టర్ రుద్రఫ్రైడ్ కి ఎదురు నిలిచి అప్పటి పలనాటి ప్రాంత ప్రజలు గోవులు ఎడ్లు పశువులు మేపుకున్నందుకు పన్నులు శిస్తు కట్ట వలసిందిగా ప్రజలను పీడిస్తున్న బ్రిటిష్ వారు అప్పటి కలెక్టర్ రుద్రఫ్రైడ్ ఎదిరించి ఈ అడవి మాది ఈ భూములు మావి మేము మీకెందుకు పుల్లరి కట్టాలి రా ఖబర్దార్ అని ఎదురు నిలిచిన ఏకైక వ్యక్తి కన్నెగంటి హనుమంతు అప్పటిలో స్వాతంత్ర సమరయోధులు ముఖ్యులు అల్లూరి సీతారామరాజు కన్నా ముందు కలెక్టర్ రుద్ర ఫ్రైడ్ ని ఎదిరించిన వ్యక్తి కన్నెగంటి హనుమంతు దుర్గి మండలం కోలగుట్ల గ్రామానికి చెందిన అప్పటి కర్ణం సదాశివయ్య అప్పటి దుర్గి ఎస్సై రాఘవయ్య సందికని పిలిచి కలెక్టర్ రుద్రఫ్రైడ్ ఆదేశాల మేరకు కోలగుట్ల కనుమల్లో చాటుమాటు నక్కి దొంగ దెబ్బ తీసి కన్నెగంటి హనుమంతుని హతమార్చారు.కనీసం శవాన్ని కూడా కుటుంబ సభ్యులు కానీ పల్నాటి ప్రాంత ప్రజలను కూడా చూడనివ్వకుండా అప్పటి బ్రిటిష్ వారు సమాధి చేశారు. కాపునాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఉదయభాస్కర్ వివరించారు అటువంటి మహోన్నతమైన వ్యక్తి స్వతంత్ర సమరయోధుడు కన్నెగంటి హనుమంతు పేరును పలనాడు జిల్లాకు పెట్టాలని అలాగే ఫిబ్రవరి 22వ తారీకు న కన్నెగంటి హనుమంతు వర్ధంతిని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా జరిపించవలసిందిగా కూటమి ప్రభుత్వాన్ని కాపునాడు అధ్యక్షులు ఉదయభాస్కర్ కోరడమైనది.

# సీఎం రాక కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ-







**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:**
సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
– సభా ప్రాంగణాన్ని పరిశీలించిన చీఫ్ విప్ జీవీ, జిల్లా కలెక్టర్, ఎస్పీ
వినుకొండ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినుకొండ పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెల్లడించారు స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం
చంద్రబాబు నాయుడు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు వినుకొండకు చేరుకుంటారని జీవీ ఆంజనేయులు వెల్లడించారు. పట్టణంలోని ఎన్ఎస్పీ కాలనీలోని ప్రజావేదిక సభా ప్రాంగణాన్ని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జిల్లా కలెక్టర్ కృతికాశుక్ల, ఎస్పీ బి. కృష్ణారావులతో కలిసి సందర్శించారు. సభ నిర్వహణ తీరుతెన్ను, సీఎం రాకకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మార్గాన్ని పరిశీలించారు. సీఎం చంద్రబాబు సందర్శించనున్న స్వచ్ఛరత్నం స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వినుకొండ పట్టణ శాశ్వత తాగునీటి పథకానికి రూ.210 కోట్లు నిధులు ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు
కృతజ్ఞతలు తెలిపారు. రూ.9.60 లక్షల కోట్లు అప్పులు చేసిన జగన్ రాష్ట్రాన్ని దోచుకున్నారని జీవీ ధ్వజమెత్తారు. విదేశీ పెట్టుబడులు ఆకర్షించడంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందని, రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి రావటంలో సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఆరోగ్య ఆంధ్ర సాధించాలంటే స్వచ్ఛాంధ్ర సాధించాలన్నారు. స్వచ్ఛాంధ్ర సాధించి, స్వర్ణాంధ్రగా రాష్ట్రం అడుగులు వేయాలన్నదే చంద్రబాబు నాయుడు తపన అని జీవీ అన్నారు. రాష్ట్రంలో ఆయు:ప్రమాణం 75 ఏళ్ళ నుండి 90 ఏళ్ళకు పెంచడమే ఆరోగ్య ఆంధ్ర లక్ష్యమని జీవీ వివరించారు. జగన్ అధికారం నుండి దిగిపోతూ చెత్తమీద పన్ను వేయటమేకాక, 85 లక్షల టన్నులు చెత్త వదలి వెళితే రాష్ట్రాన్ని చక్కబెట్టే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారని అన్నారు. వినుకొండ పురపాలక సంఘానికి రాష్ట్రంలో 9వ ర్యాంకు రాగా రానున్న రోజుల్లో మొదటి ర్యాంకులో నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు హయాంలో 23 లక్షల మరుగుదొడ్లు నిర్మించామని చెప్పారు. ప్రజల మేలు కోరేది కూటమి ప్రభుత్వమేనని జీవీ స్పష్టం చేశారు. వినుకొండ నియోజకవర్గానికి అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎంకు వివరిస్తానని, ఎన్ఎస్పీ స్థలంలో అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు సీఎం సహకారం కోరతామని జీవీ వెల్లడించారు. అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట కోసం సూపర్ సిక్స్ పథకాలకు రూ.70 వేల కోట్లు ఏటా ఖర్చుచేస్తున్నామన్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు
షెడ్యూలు ఇలా...
మధ్నాహం 12:40 గంలకు సీఎం చంద్రబాబు వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలక్రీడామైనదానంలో
హెలీపాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుండి రోడ్డు మార్గంలో పట్టణంలోని ఎన్ఎస్పీ మైదానంలో ఏర్పాటు చేసిన
ప్రజావేదికకు చేరుకుంటారు. ప్రజావేదికలో ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించనున్నారు. అనంతరం స్వచ్ఛరత్నం స్టాల్సు సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించనున్నారు. మధ్యాహ్నం 3:05 గంటల నుండి 4:35 గంటల వరకు ప్రజావేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో
ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం పాల్గొంటారు. అనంతరం వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సీఎం చంద్రబాబు నాయుడు సందర్శిస్తారు. ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై సమీక్షిస్తారు. అనంతరం తిరిగి జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలోని హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
సాయంత్రం 5:45 గంటలకు
సీఎం చంద్రబాబు వినుకొండ నుండి ఉండవల్లిలోని తన నివాసానికి బయలు దేరి వెళతారు.

# డీఎంకేకు జయలలిత వీరవిధేయుడి సపోర్ట్..,,. సీఎం స్టాలిన్‌తో పన్నీరు సెల్వం భేటీ

**ఫిబ్రవరి 20 క్రైమ్ కౌంటర్ న్యూస్):** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. తమిళనాట రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అన్నాడీఎంకే బృహిష్కృత నేత, మాజీ సీఎం ఓ పన్నీర్‌సెల్వం ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో శుక్రవారం భేటీ అయ్యారు. దివంగత విజయ్‌కాంత్ ఏర్పాటు చేసిన డీఎండీకే గురువారమే స్టాలిన్ పార్టీ నాయకత్వంలోని ఇండియా కూటమిలో చేరింది. ఇది జరిగిన మర్నాడే స్టాలిన్‌ను పన్నీరు సెల్వం కలవడం చెప్పుకోదగ్గ పరిణామం.
శుక్రవారం అసెంబ్లీ ముగిసిన తర్వాత స్టాలిన్, ఓపీఎస్ సమావేశం జరిగింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఓపీఎస్.. అసెంబ్లీ ప్రాంగణంలో స్టాలిన్‌తో చర్చలు జరిపారు. అయితే, వీరిద్దరూ ఏం మాట్లాడుకున్నారనే విషయమై అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కానీ ఈ భేటీ తమిళ రాజకీయాలను మలుపు తిప్పే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. రాబోయే ఎన్నికల్లో పొత్తులు, సీట్ల పంపకాలపై ముమ్మర చర్చలు జరుగుతోన్న తరుణంలో డీఎంకే చీఫ్‌ను ఓపీఎస్ కలవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.స్టాలిన్‌ను పన్నీరుసెల్వం కలవడానికి ముందు.. ఆయన మద్దతుదారు, ఉసిలంపట్టి ఎమ్మెల్యే అయ్యప్పన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. ఐదేళ్ల స్టాలిన్ పాలనపై ప్రశంసలు గుప్పించారు. డీఎంకే ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆయన ప్రశంసించారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో డీఎంకే గెలుస్తుందని, స్టాలిన్ పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని అన్నారు. దీంతో పన్నీరుసెల్వం డీఎంకే గూటికి చేరతారనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.వాస్తవానికి గతేడాది ఆగస్టులోనే ఎంకే స్టాలిన్‌ను మార్నింగ్ వాక్‌లో పన్నీరు సెల్వం కలుసుకున్నారు. అనంతరం ఆయన ఎన్డీయే నుంచి బయటకొచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చోళపురం పర్యటన సమయంలో ఆయన్ను కలిసేందుకు ఓపీఎస్ అపాయింట్‌మెంట్ కోరగా.. అటు నుంచి సానుకూల స్పందన రాలేదు. అన్నాడీఎంకే ర్యాలీలకు సైతం పన్నీరు సెల్వానికి ఆహ్వానం లభించలేదు. మోదీతోపాటు అమిత్ షాను కలవడానికి ఓపీఎస్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.ఈ పరిణామాలతో ఎన్డీయేకు గుడ్‌బై చెప్పిన పన్నీర్‌సెల్వం .. సర్వశిక్షాభియాన్ నిధులను కేంద్రం నిలిపివేయడంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అప్పట్లోనే ఆయన డీఎంకే వెంట నడుస్తారని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. వారి అంచనాలకు తగ్గట్టుగానే.. పన్నీర్‌సెల్వం ఇప్పుడు అడుగులేస్తున్నారనే భావన వ్యక్తమవుతోంది. జయలలితకు వీర విధేయుడైన పన్నీర్‌సెల్వం ఆమె బతికి ఉన్నప్పుడు ఓ వెలుగు వెలిగారు. ఆమె జైలుకు వెళ్లినప్పుడు సీఎం పదవిలో ఓపీఎస్‌నే కూర్చోబెట్టారు. 2016లో అమ్మ మరణానికి ముందు అనారోగ్యానికి గురైనప్పుడు కూడా పన్నీర్‌సెల్వం పగ్గాలు చేపట్టారు. కానీ, జయ మరణం తర్వాత అన్నాడీఎంకేపై పట్టు సాధించిన పళనిసామి.. శశికళ మద్దతుతో సీఎం అయ్యారు. ఆ తర్వాత మారిన పరిణామాల నేపథ్యంలో ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు.

# సేవకుల అభిషేకం మహోత్సవం - బిషప్ జయప్రకాష్





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** పిడుగురాళ్ల టౌన్. డ్రైవర్స్ కాలనీ.కృపామయ ప్రార్థన మందిరము నందు. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారు నిర్వహించిన. సేవకుల అభిషేక ఆరాధన మహోత్సవము. కార్యక్రమం ప్రభువు కృపలో ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ . ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్:డా! జయ ప్రకాష్ గంజికుంట అండ్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్. బిషప్ : పేరం సుందర రావు. అండ్ ఏ.పీ స్టేట్ జనరల్ సెక్రెటరీ రెవ : ప్రకాష్ గుడిసె అండ్ ఏ.పీ స్టేట్ ట్రెజరర్. రెవ: కూనల మోజేష్. ఏ.పీ స్టేట్ సెక్రటరీ. రెవ:అమృత పూడి యెహోషువ. పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. బిషప్: ఎడ్లూరి పాల్. పల్నాడు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ రెవ: యరమాల ప్రేమ సాగర్. నకరికల్లు మండల హానరబు ల్ ప్రెసిడెంట్. బిషప్ : పిల్లి రత్నం. పాల్గొని అభిషేకమునకు సిద్ధపడిన సేవకులకు పరిచర్యలోఉండవలసిన లక్షణములు. మెలకువలు సూచనలు హెచ్చరికలు తెలియజేసి అభిషేక. ఆరాధన. ప్రార్థనలు చేసి. అభి షేక్తులు. బిషప్పులు దైవజనులు.హస్త నిక్షేపణతో. తైలం ప్రోక్షించి. ప్రభువు పరిచర్యలో ప్రభువుకి ప్రతిష్టించి సేవకులుగా అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభువు సేవకుడిగా అభిషేకము తీసుకున్నవారు. పాస్టర్ వంగల బాలయ్య. పాస్టర్ ఎల్. పాపారావు.(అకుల) పాస్టర్ రమావతు భాను కిరణ్ పాస్టర్ శిఖ ప్రభుదాసు. పాస్టర్ జూపల్లి రాజశేఖర్. పాస్టర్ ఎడ్లూరి డేవిడ్ రాజ్. పాస్టర్. యేతిరాజుల సతీష్ కుమార్ ( శ్రీను) పాస్టర్ యరమాల రత్నకుమార్. పాస్టర్ జొన్నలగడ్డ రమేష్. ( తిమోతి) పాస్టర్ ఉల్లిగడ్డల మోజేష్ పాల్ ( శ్రీను). దేవుని సేవకులుగా అభిషేకము పొందారు. వీరికి ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ తరుపున. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్:డా! జయప్రకాష్ గంజికుంట. అండ్ ఏ.పీ స్టేట్ జనరల్ సెక్రటరీ.రెవ : ప్రకాష్ గుడిసె వీరు అభిషేకం పొందిన వారందరిని ప్రభువు పేరిట ఆశీర్వదించి.ఆర్డినేషన్ సర్టిఫికెట్లు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడులో అనేక ప్రాంతాల నుండి ఏ.పీ యు పీ.ఎఫ్ కమిటీ లీడర్లు మండలాల ప్రెసిడెంట్లు సెక్రెటరులు దైవజనులు పాల్గొన్నారు. కృపామయ మినిస్ట్రీస్ వారు అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం దేవునికి మహిమ కరముగా జరిగినది.

# తెల్లనివన్నీ పాలు కావు!



**క్రైమ్ కౌంటర్ న్యూస్):**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఉదయం అల్పాహారం తీసుకోవడం కాస్త ఆలస్యమైనా భరిస్తాం కానీ కాఫీ, టీ చేతికి అందకపోతే కేకలేస్తాం! బడికి వెళ్లే పిల్లలైతే ఉదయం, సాయంత్రం గ్లాసుడు పాలు తాగుతారు. మరి.. పెద్దవాళు ,, పిల్లలు తాగుతోంది నాణ్యమైన పాలేనా? ఎందుకీ అనుమానం అంటే.. ఇటీవల కొన్నేళ్ల నుంచి పాల నాణ్యతను పరీక్షిస్తే దేశవ్యాప్తంగా ప్రతి మూడు శాంపిళ్లలో ఒకదాంట్లో కల్తీ జరుగుతున్నట్లు నిర్ధారణ జరుగుతోంది. గుజరాత్‌లో ఇటీవల అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఓ డెయిరీ సంస్థపై అధికారులు దాడి చేస్తే దిగ్భ్రాంతికరమైన విషయం బయటపడింది. అక్కడ ప్రతి 300లీటర్ల స్వచ్ఛమైన పాలల్లో డిటర్జెంట్, యూరియా, కాస్టిక్ సోడా కలిపిన 1800 లీటర్ల ద్రావణాన్ని మిక్స్‌చేసి 'ప్యాకెట్ పాలు'గా విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గత ఏడాది మధ్యప్రదేశ్‌లో ఓ డెయిరీ కంపెనీకి చెందిన తొమ్మిది కేంద్రాలపై ఈడీ అధికారులు దాడి చేశారు. ఏమాత్రం నాణ్యత ప్రమాణాలు లేని పాల ఉత్పత్తులను బెహ్రయిన్, సింగపూర్, ఒమన్, యూఏఈకి ఎగుమతి చేసేందుకు 63 ఫోర్జరీ పత్రాలను ఆ కంపెనీ నిర్వాహకులు సృష్టించినట్లు అధికారులు గుర్తించారు. 2025లో దేశవ్యాప్తంగా పాల ఉత్పత్తులకు సంబంధించి ప్రతి వంద శాంపిళ్లలో 38 శాంపిళ్లు పరీక్షలో విఫలమయ్యాయి. కాగా, గత పదేళ్లలో మనదేశంలో పాల ఉత్పత్తి 63.56% పెరగడం విశేషం. 2015లో 146 మిలియన్ టన్నుల పాల ఉత్పత్తి జరిగితే 2025లో అది 239 మిలియన్ టన్నులుగా నమోదైంది. 2025లో తలసరి పాల లభ్యత 471 గ్రాములుగా నమోదైంది. ఇది ప్రపంచ సగటు(322 గ్రాములు) కన్నా ఎక్కువ.

# సినిమా



## చిరంజీవి మీద విషప్రయోగం..

ఏంటి చిరంజీవి మీద విషప్రయోగం జరిగిందా అని ఆశ్చర్యపోతున్నారు కదా..? ఇప్పుడంటే సోషల్ మీడియా యుగం కాబట్టి అన్నీ ఇట్టే తెలిసిపోతున్నాయి కానీ ఒకప్పుడు అవన్నీ ఎక్కడున్నాయి..? అందుకే చాలా విషయాలు బయటికి కూడా రాలేదు. టాలీవుడ్ ఖ్యాతిని శిఖరాగ్రానికి చేర్చిన మెగాస్టార్ చిరంజీవి ప్రస్థానం పూలపాన్పులా సాగలేదనేది అక్షర సత్యం. ఆయన సుప్రీమ్ హీరో స్థాయి నుంచి మెగాస్టార్ హోదాకు చేరుకుంటున్న తరుణంలో ఎన్నో అవాంతరాలను, కుట్రలను ఎదుర్కోవాల్సి వచ్చింది. వాటిలో అత్యంత భయానకమైనది ఆయనపై జరిగిన ఒక ప్రాణాపాయ కుట్ర. సుమారు 28 ఏళ్ళ క్రితం ఆయనను చంపడానికి జరిగిన ఒక విషప్రయోగం అప్పట్లో దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. ఈనాటి తరానికి పెద్దగా పరిచయం లేని ఆ నాటి దారుణ ఘటన తాలూకు వివరాలు ఇప్పటికీ ఇండస్ట్రీలో ఒక చేదు జ్ఞాపకంలా మిగిలిపోయాయి.

ఈ ఉదంతం ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 1988వ సంవత్సరంలో చోటు చేసుకుంది. ఆ సమయంలో వరుసగా సూపర్ హిట్లు సాధిస్తూ టాలీవుడ్ నంబర్ వన్ హీరోగా చిరంజీవి తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నారు. సరిగ్గా అదే సమయంలో మద్రాస్ బేస్ కోర్టు పరిసరాల్లో 'మరణ మృదంగం' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తమ అభిమాన నటుడిని నేరుగా చూసేందుకు ఆ రోజు లొకేషన్‌కు ప్రేక్షకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆ జనసందోహంలోనే ఒక గుర్తుతెలియని వ్యక్తి తన పుట్టినరోజు నెపంతో చిరంజీవి వద్దకు చేరుకున్నాడు. చిరంజీవి చేతుల మీదుగా తన బర్త్‌డే కేక్ కట్ చేయించుకోవాలనేది తన చిరకాల కోరిక అని ఆ ఆగంతుకుడు నమ్మబలికాడు. అభిమానుల పట్ల ఎప్పుడూ ఆప్యాయత చూపే చిరు, ఏమాత్రం సందేహించకుండా అందుకు అంగీకరించారు.

ఆ తర్వాత కేక్ కోసిన ఆ వ్యక్తి, అందులోని ఒక భాగాన్ని బలాత్కారంగా హీరో నోట్లోకి నెట్టే ప్రయత్నం చేశాడు. చిరంజీవి సున్నితంగా వారిస్తున్నప్పటికీ, అతడు వినకుండా మరింత బలవంతం చేయడంతో ఆ కేక్ ముక్క కింద పడిపోయింది. నేలరాలిన ఆ కేక్ ముక్కల నుంచి గోధుమ వర్ణంలో ఉన్న ఒక అనుమానాస్పద ప్యాకెట్ బయటపడటంతో అక్కడున్న చిత్ర బృందం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆ కొద్దిపాటి కేక్ పెదాలకు అంటగానే చిరంజీవి పెదవుల రంగు వింతగా మారిపోవడం అందరినీ మరింత భయాందోళనలకు గురిచేసింది. ఇది కచ్చితంగా విషప్రయోగమే అని గ్రహించిన యూనిట్ సభ్యులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆయన్ను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించి అవసరమైన వైద్య పరీక్షలు చేయించారు. అదృష్టవశాత్తూ తృటిలో పెను ప్రమాదం తప్పిందని వైద్యులు నిర్ధారించారు.

మరుసటి రోజు ఉదయం ఈ ఉదంతం జాతీయ, రాష్ట్ర స్థాయి పత్రికలన్నింటిలోనూ పతాక శీర్షికల్లో ప్రచురితమై తీవ్ర కలకలం రేపింది. చిరంజీవి ఎదుగుదలను ఏమాత్రం జీర్ణించుకోలేని కొందరు గిట్టనివాళ్లే ఈ పన్నాగం పన్నారంటూ పెద్ద ఎత్తున వదంతులు వ్యాపించాయి. చివరకు సినీ పరిశ్రమకు చెందిన కొందరు పెద్దలు జోక్యం చేసుకోవడంతో ఈ వివాదం నెమ్మదిగా సద్దుమణిగింది. మెగాస్టార్ తన సినీ ప్రయాణంలో కేవలం తెరమీద విలన్లనే కాకుండా, నిజ జీవితంలోనూ ఎన్నెన్నో కుట్రలను ఎదిరించి నిలబడ్డారనడానికి ఈ సంఘటనే ఒక సజీవ సాక్ష్యం. అప్పట్నుంచి చిరంజీవి విషయంలో జాగ్రత్తలు మరింతగా పెరిగిపోయాయి. ఇంత జరిగినా కూడా మెగాస్టార్ మాత్రం ఫ్యాన్స్ విషయంలో ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు.






## కూల్ డ్రింక్స్ తాగితే ఆ సమస్యలు తగ్గిపోతాయా..?

నేటి ఉరుకుల పరుగుల జీవితం, జంక్ ఫుడ్ పుణ్యమా అని ప్రతి ఇంట్లో గ్యాస్, అసిడిటీ కామన్ అయిపోయాయి. కడుపు ఉబ్బరంగా అనిపించగానే చాలామంది చేసే మొదటి పని.. వెంటనే ఒక కూల్ డ్రింక్ బాటిల్ కొని గటగటా తాగేయడం. తాగిన కాసేపటికే ఒక పెద్ద త్రేనుపు రాగానే అబ్బా.. గ్యాస్ పోయింది, హాయిగా ఉంది అని ఫీల్ అయిపోతారు. కానీ అక్కడే అసలు ప్రమాదం దాగి ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీకు వచ్చే ఆ త్రేనుపు కడుపులో ఉన్న గ్యాస్ అనుకుంటే పొరపాటే. నిజానికి సాఫ్ట్ డ్రింక్స్‌లో ఉండే కార్బన్ డయాక్సైడ్ వాయువు త్రేనుపు రూపంలో బయటకు వస్తుంది తప్ప.. మీ కడుపులోని సమస్య తగ్గదు. పైగా ఇది తాత్కాలికంగా ఉపశమనం ఇచ్చినట్లు అనిపించినా, దీర్ఘకాలంలో కడుపులో ఒత్తిడిని పెంచి యాసిడ్ రిఫ్లక్స్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తుంది.

సాఫ్ట్ డ్రింక్స్ ఎందుకు డేంజర్?గ్యాస్ట్రోఎంటరాలజిస్టుల ప్రకారం.. ఈ డ్రింక్స్ తాగడం వల్ల కడుపు లోపల కొన్ని మార్పులు జరుగుతాయి. గ్యాస్ బుడగలు కడుపులో ఒత్తిడిని పెంచి, యాసిడ్ గొంతులోకి వచ్చేలా చేస్తాయి. వీటిలో ఉండే అత్యధిక చక్కెర కాలేయానికి శత్రువు. ఇది ఫ్యాటీ లివర్ సమస్యకు ప్రధాన కారణం. ఇవి స్వతహాగా ఆమ్ల గుణాన్ని కలిగి ఉండి, కడుపులోని సహజ జీర్ణ ప్రక్రియను దెబ్బతీస్తాయి. మరి పరిష్కారం ఏంటి?అసిడిటీగా ఉన్నప్పుడు కృత్రిమ డ్రింక్స్ జోలికి వెళ్లకుండా మన వంటింట్లో ఉండే ఈ సహజ ప్రత్యామ్నాయాలను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు:

అల్లం నీరు: ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది.


చల్లని పాలు: తక్కువ కొవ్వు ఉన్న చల్లని పాలు తాగితే కడుపులోని యాసిడ్ తటస్థీకరించబడుతుంది.జీలకర్ర లేదా సోంపు నీరు: గ్యాస్ సమస్యకు ఇవి శాశ్వత, సురక్షితమైన పరిష్కారాలు.హెర్బల్ టీ: ఇది కడుపులోని మంటను తగ్గించి చల్లబరుస్తుంది.



## ఉసిరితో జుట్టుకు అద్భుత ప్రయోజనాలు

ఉసిరి జుట్టు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయుర్వేద వైద్యులు వివరిస్తున్నారు. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, రసాయన సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. రోజుకొక ఉసిరి తింటే జుట్టు బలంగా మారుతుంది. ఉసిరికాయల జ్యూస్ ను డైట్ లో చేర్చుకుంటే జుట్టు వత్తుగా పెరుగుతుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి, పెరుగుదలను ప్రోత్సహించడానికి ఉసిరి పొడి, నిమ్మరసం మిశ్రమాన్ని జుట్టుకు అప్లై చేసి 40 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. కొబ్బరి నూనెలో ఉసిరి చుక్కలు కలిపి మాడుకు పట్టించి, నెలలో నాలుగు సార్లు ఇలా చేస్తే జుట్టు వత్తుగా పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

1. ఉసిరికాయ జ్యూస్ నుండి: కావలసిన పదార్థాలు: ఉసిరికాయలు - 4-5 నీరు - 1/2 కప్పు తేనె లేదా బెల్లం (రుచికి తగినంత) తయారీ విధానం: ఉసిరికాయలను కడిగి చిన్న ముక్కలుగా కట్ చేయండి. బ్లెండర్‌లో ఉసిరికాయ ముక్కలు మరియు నీరు వేసి బాగా బ్లెండ్ చేయండి. జ్యూస్‌ను వడకట్టి గ్లాసులో పోయండి. రుచికి తగినంత తేనె లేదా బెల్లం కలుపుకోండి. ఉదయం ఖాళీ కడుపుతో ఈ షాట్ తీసుకోండి.



## పుచ్చకాయ అందరికీ మంచిది కాదు.

ఎండల్లో దాహార్తిని తీర్చే పుచ్చకాయ ఆరోగ్యానికి మేలు చేసినా, కొందరికి అంత మంచిది కాదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు, జీర్ణకోశ వ్యాధులతో బాధపడేవారు, అతిగా తినేవారు జాగ్రత్త వహించాలి. రాత్రిపూట, ఖాళీ కడుపుతో తినడం మంచిది కాదు. రోజుకు 200-300 గ్రాములకు మించకుండా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గర్భిణీలు, ఆరోగ్య సమస్యలున్నవారు పోషకాహార నిపుణులను సంప్రదించాలి.

జీర్ణకోశ వ్యాధులు: ఇందులో ఉండే 'లైకోపీన్' అధికమైతే గ్యాస్, కడుపు ఉబ్బరం, విరేచనాలకు దారితీస్తుంది. సున్నితమైన కడుపు ఉన్నవారు దీనికి దూరంగా ఉండటమే మేలు.వాటర్ ఇంటాక్సికేషన్: అతిగా పుచ్చకాయ తినడం వల్ల శరీరంలో సోడియం స్థాయిలు పడిపోయి 'వాటర్ ఇంటాక్సికేషన్' అనే పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల కాళ్ల వాపులు, తీవ్రమైన అలసట కలుగుతాయి.

రాత్రిపూట వద్దు: రాత్రి సమయంలో పుచ్చకాయ తింటే జీర్ణక్రియ మందగించడమే కాకుండా, తరచుగా మూత్ర విసర్జన వల్ల నిద్రకు భంగం కలుగుతుంది.

## ముగ్గురు స్టార్ ఆటగాళ్లను పక్కనపెట్టిన సూర్య

2026 టీ20 వరల్డ్ కప్‌లో అసలైన సమరం మొదలైంది. ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభం కానున్న సూపర్-8 దశ కోసం టీమిండియా సర్వసన్నద్ధమవుతోంది. గ్రూప్ స్టేజ్‌లో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచి టేబుల్ టాపర్‌గా నిలిచినప్పటికీ, భారత జట్టులో కొన్ని లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పసికూనలైన అమెరికా, నెదర్లాండ్స్ జట్లు కూడా భారత బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కోవడం మేనేజ్‌మెంట్‌ను ఆలోచనలో పడేసింది. ఈ నేపథ్యంలో సెమీస్ రేసులో నిలవాలంటే కీలకమైన సూపర్-8 మ్యాచ్‌ల కోసం ప్లేయింగ్ ఎలెవన్‌లో భారీ మార్పులు జరిగే అవకాశం కనిపిస్తోంది. ఫామ్ లేమితో సతమతమవుతున్న ముగ్గురు కీలక ఆటగాళ్లపై వేటు పడే సూచనలు ఉన్నాయి.

1. అభిషేక్ శర్మ

2025 సీజన్‌లో ఏకంగా 859 పరుగులు చేసి టీమిండియాలోకి మెరుపులా దూసుకొచ్చిన అభిషేక్ శర్మ, వరల్డ్ కప్ వేదికపై మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. గ్రూప్ స్టేజ్‌లో ఆడిన మొదటి మూడు ఇన్నింగ్స్‌ల్లోనూ కనీసం ఖాతా తెరవకుండానే వెనుదిరిగి డకౌట్ల హ్యాట్రిక్ నమోదు చేశాడు. సూపర్-8లో సవాళ్లు ఇంకా కఠినంగా ఉంటాయి కాబట్టి, సూర్యకుమార్ సేన అతడిని పక్కనపెట్టి యశస్వి జైస్వాల్‌ను తిరిగి ఓపెనింగ్‌లోకి తీసుకువచ్చే అవకాశం ఉంది. అభిషేక్ ఫామ్ లేమి భారత జట్టుకు పవర్‌ప్లేలో పెద్ద మైనస్‌గా మారింది.

2. రింకూ సింగ్

భారత నమ్మకమైన ఫినిషర్ రింకూ సింగ్ కూడా ఈ టోర్నీలో ఆశించిన ప్రభావం చూపలేకపోయాడు. అమెరికాపై 14 బంతుల్లో కేవలం 6 పరుగులే చేసిన రింకూ, మిగిలిన మ్యాచ్‌ల్లోనూ వచ్చిన స్వల్ప అవకాశాలను వినియోగించుకోలేకపోయాడు. జట్టు కూర్పు దృష్ట్యా రింకూ స్థానంలో వాషింగ్టన్ సుందర్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. సుందర్ బ్యాటింగ్‌తో పాటు అదనపు స్పిన్ బౌలింగ్ ఆప్షన్‌ను కూడా ఇస్తాడు. రింకూకు ఎక్కువ బంతులు ఆడే అవకాశం రాకపోవడం ఒక కారణమైతే, ఆరో బౌలర్ లేకపోవడం టీమ్ ఇండియాకు ప్రతికూలంగా మారింది. కాబట్టి ఆల్‌రౌండర్ కోటాలో రింకూపై వేటు పడవచ్చు.

3. అర్ష్‌దీప్ సింగ్

పేసర్ అర్ష్‌దీప్ సింగ్ భవితవ్యం పూర్తిగా పిచ్ పరిస్థితులపై ఆధారపడి ఉంది. జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా ప్రధాన పేసర్లుగా కొనసాగుతుండటంతో, సూపర్-8 మ్యాచ్‌లు జరిగే వేదికలను బట్టి అర్ష్‌దీప్‌ను తప్పించే అవకాశం ఉంది. ముఖ్యంగా చెన్నై వంటి స్పిన్ అనుకూల పిచ్‌లపై భారత్ ముగ్గురు స్పిన్నర్లతో (కులదీప్, సుందర్, అక్షర్) వెళ్లాలనుకుంటే, అర్ష్‌దీప్ బెంచ్‌కే పరిమితం కావాల్సి వస్తుంది. శ్రీలంకలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో కూడా పాకిస్థాన్‌పై అర్ష్‌దీప్‌ను పక్కనపెట్టి కులదీప్‌ను ఆడించిన సంగతి తెలిసిందే.




## టీమిండియాకు సూపర్-8 గండం..

టీ20 వరల్డ్ కప్ 2026లో అసలైన అసలు సిసలైన సమరం మొదలైంది. గ్రూప్ స్టేజ్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన టీమిండియా, ఇప్పుడు సూపర్-8 గండం దాటాల్సి ఉంది. అయితే ఈసారి పరిస్థితులు చూస్తుంటే భారత అభిమానుల్లో కాస్త టెన్షన్ మొదలైంది. ఎందుకంటే సుమారు 17 ఏళ్ల క్రితం నాటి ఒక చేదు జ్ఞాపకం ఇప్పుడు మళ్ళీ టీమిండియాను భయపెడుతోంది. 2009 తర్వాత మళ్ళీ ఇప్పుడు భారత్, సౌతాఫ్రికా, వెస్టిండీస్ జట్లు ఒకే గ్రూపులో చేరడం టీమిండియాకు అతిపెద్ద ముప్పుగా పరిణమించింది.

ఏమిటా 17 ఏళ్ల నాటి బ్యాడ్ సెంటిమెంట్?

టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్, సౌతాఫ్రికా, వెస్టిండీస్ జట్లు సూపర్-8లో ఒకే గ్రూపులో ఉండటం ఇది రెండోసారి మాత్రమే. గతంలో 2009 వరల్డ్ కప్‌లో సరిగ్గా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పట్లో భారత్‌తో పాటు సౌతాఫ్రికా, వెస్టిండీస్, ఇంగ్లాండ్ జట్లు ఒకే గ్రూపులో ఉన్నాయి. ఆ టోర్నీలో టీమిండియా ఘోరంగా విఫలమైంది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. వెస్టిండీస్ చేతిలో 7 వికెట్లతో, సౌతాఫ్రికా చేతిలో 12 పరుగులతో, ఇంగ్లాండ్ చేతిలో 3 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇప్పుడు మళ్ళీ అదే ఈక్వేషన్ రిపీట్ అవ్వడం అభిమానులను కలవరపెడుతోంది.

గ్రూప్ ఆఫ్ డెత్.. అందరూ అజేయులే!

ఈసారి సూపర్-8 గ్రూప్-1ని గ్రూప్ ఆఫ్ డెత్ అని పిలుస్తున్నారు. ఎందుకంటే ఈ గ్రూపులో ఉన్న నాలుగు జట్లు (భారత్, సౌతాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే) గ్రూప్ స్టేజ్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అన్-బీటన్?గా ఇక్కడికి చేరుకున్నాయి. గతంలో లాగా కాకుండా ఈసారి జింబాబ్వే రూపంలో మరో ప్రమాదం పొంచి ఉంది. సికిందర్ రజా సారథ్యంలోని జింబాబ్వే జట్టు.. ఆస్ట్రేలియా, శ్రీలంక వంటి దిగ్గజ జట్లనే మట్టికరిపించి అజేయులుగా సూపర్-8లోకి దూసుకొచ్చింది. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా జింబాబ్వే పెద్ద జట్ల కొంపముంచడం ఖాయం.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road. Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.